జంతువులు గడ్డి తింటాయి. వాటి కష్టాన్ని ఉచితంగా ఆనందించే మనుషులు యే గడ్డి తింటున్నట్టు? నోరులేని ఆ నోటికి పచ్చగడ్డి అందించే మనుషులు యెంత మనసు పచ్చనవాళ్ళు!




సర్కస్‌లో గుర్రాలు, ఏనుగులు వాటి మీద మావటివాళ్ళు, ఆకులు కోయటానికీ, గడ్డి త్రవ్వి తీసుకురావటానికీ పోతున్నారు.

"మన ఊరికొచ్చిన సర్కస్‌లోని గుర్రాలు, ఏనుగులు ఇవేరా చంటీ! ఆ ఏనుగు చూడు! గోడకుర్చీ వేసినట్టు కూర్చుంటుందట! ఆ తెల్ల గుర్రంపిల్ల చూడు! నడచి నడచి ఆగి, రెండుకాళ్ళు పైకెత్తి ప్రేక్షకులకు దణ్ణం పెడుతుంది...." ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు రామానుజరావు భార్య సుగుణమ్మ చంటివాడితో చెపుతోంది. చంటివాడు ఎంతో ఉత్సాహంగా వింటున్నాడు.

"మనం వెళదామమ్మా" అని మారాం చేస్తున్నాడు.

"నాన్నగారు ఆఫీసుద్వారా టిక్కెట్లు తీసుకువస్తారు. సర్కస్ కొత్తగా వచ్చిందిగా! చాలా రద్దీగా వుంటుంది. రెండురోజులాగి వెళదాం బాబూ!"

* * *

బొరిగె గోనెసంచులు పట్టుకుని ఎవరో ధర్మాత్ములు తొడిగి విడిచిన పాత చెప్పుల్ని కాలికి తగిలించుకొని నూకాలమ్మ, నరసమ్మ ఆ గుర్రాల వెనుకనే నడిచిపోతున్నారు

కటకంవారి కోనేరు ప్రక్క పెద్ద మర్రి చెట్టు ప్రక్కనే దొరల సమాధులు, పచ్చిక బలసిన చిన్న మైదానం ఇక్కడ సర్కస్‌లోని గుర్రాలు, ఏనుగులు

ఆగాయి వాటిని నీళ్ళతో కడిగారు. మర్రి కొమ్మల్ని కోసివేశారు. దగ్గరలోనే గడ్డి త్రవ్వుతూన్న సూకాలమ్మనూ. నరసమ్మనూ గుర్రాలు కాచే గౌరీశు చూశాడు. నూనెను నొచుకోని తలలు. కంపు కొడుతున్న గుడ్డలు. గ్రామంలో వున్న తనవారు గుర్తుకొచ్చి గౌరీశు భోరున ఏడ్చాడు. తాను పంపుతూన్న యాభై రూపాయలతో అమ్మ. చెల్లాయి మిగిలినవారు ఎన్నాళ్ళు గంజి తాగుతారు? వాళ్ళ తలలు, బట్టలు కూడా ఇలాగే కంపు కొడుతుంటాయి... ఆకలి భరించలేక కలిగిన వాళ్ళ కొంపల్లో అంట్లు తోమటం. వాళ్ళు తినగా ఇచ్చిందాంతో కడుపులు నింపుకోవటం. ఎప్పుడు తిరిగొస్తాడా అని తనకోసం ఎదురుచూడడం.... గౌరీశు దుఃఖంతో కుమిలిపోయాడు.

గడ్డిత్రవ్వుతున్న సూకాలమ్మ. నరసమ్మలు తలెత్తి చూశారు. "దగ్గిరగా, రా, పాపా" అన్నట్టు తలతో నరసమ్మను పిలిచాడు. నరసమ్మ దగ్గిరగా వెళ్ళింది. గౌరీశు నరసమ్మను దగ్గిరగా తీసుకుని. "మా ఊర్లో నాకూ నీలాంటి చెల్లాయి వుంది! అమ్మ. తమ్ముడూ వున్నారు. వాళ్ళు చెప్పినమాటలు వినకుండా నేను సర్కస్ కంపెనీలో చేరిపోయేను. పదో తరగతి పాసైపో బాబూ మా కష్టాలు గట్టెక్కుతాయని అమ్మ ఎంత నెత్తీ నోరు కొట్టుకున్నా వినకుండా పెంకెతనంగా ఈ సర్కస్ కంపెనీలో చేరిపోయాను. గుర్రాల్ని మేపడం నా పని ఊరూరా తిరుగుతూ ఎక్కడో ఒక దగ్గిర ఈ జీవితాన్ని అంతం చేయాలి."

గౌరీశు చెపుతున్న మాటలు నరసమ్మ కంతుచిక్కటంలేదు. నరసమ్మ తల్లిని పిలిచింది. సూకాలమ్మ దగ్గరగా వెళ్ళి నిల్చుంది సంచీలోని దుంపలూ, బటాణీలూ తీసి వాళ్ళకిచ్చాడు గౌరీశు. తృప్తిగా తింటున్న వాళ్ళద్దర్నీ చూసి గౌరీశు "ఈ ఏనుగులూ, గుర్రాలూ సర్కస్‌లోనివి. సర్కస్‌లో రకరకాల ఆటలు చేసి చూపిస్తాయి" అన్నాడు. నరసమ్మ ఆనందాని కంతులేదు

"సర్కస్ నేనెప్పుడూ చూడలేదు. నా దగ్గర డబ్బులెలాగూ లేవు. గుర్రాలకు పచ్చగడ్డి తీసుకుని లోపలికి రానిస్తావా అన్నయ్యా?"

"నువ్వెంత మంచిదానవు పాపా! చనువుగా దగ్గరకు పిలిచి పలుకరించానని ఆ చనువుతో నన్ను ఫూరికే సర్కస్‌కు తీసుకు వెళ్ళమని అడగకుండ గుర్రానికి గడ్డిచ్చి సర్కస్ చూస్తానన్నావు! ఎంత మంచిదానవు పాపా!"

"అది సరదా పడుతోంది. సాయంత్రం ఆటకు రమ్మంటావా బాబూ?"


"ఇద్దరూ రండమ్మా! నేనక్కడే వుంటాను. మా మానేజరుతో చెప్పి లోనికి తీసుకుపోతాను...."

త్రవ్విన గడ్డిని గౌరీశుకప్పచెప్పారు.

"ఈ మారు సర్కస్ టెంట్ దండు బజారు దగ్గర వేశారు. ఐదు గంటలకే వచ్చేయండి!" అని పోతూన్నవాడు చేతులూపుతూ చెప్పాడు.

"అమ్మా! నిన్నూ. చెల్లెల్నీ వీళ్ళద్దరిలో చూసుకుని పట్టరాని దుఃఖంతో. బాధ తీరేటట్టు ఏడ్చుకున్నాను. నా జీవితం దేశదిమ్మరిలా తిరగటం. తలపులో పడ్డప్పుడు చేతకానివాడిలా ఏడ్చుకోవటం.... ఈ నరకం నుంచి పరారయిపోవాలను



# కోరకుండానే యివ్వబడిన సువేగా మోపెడ్స్ యోగ్యతా పత్రములు మీరు సువేగా కొన్నప్పుడు తనిఖీకై మిమ్ము బండిపై తీసికొనిపోరు. అదే మీకు నిదర్శనము



అది యెంత అందంగా వుంది అనేందుకు ముందే అది యెంత మంచిది అనే మాట రావాలి. అయితే సువేగా రెండు విధాల మంచిది.



దానిని నేటివరకు కొనకుండుటకు నాకు ఒకే ఒక కారణం వుండేది. అది యిప్పుడు మాయమైపోయింది. సువేగా డీలక్స్ యిప్పుడు రెండు సీట్లు గలది.



తక్కువ పెట్రోల్‌తో యెక్కువ దూరం పోవాలని నేను కోరుకొన్నాను. సువేగా కొనేవరకు నా కోరిక ఫలిస్తుందని నేను అనుకోలేదు.

పై మూడున్ను సువేగా మోపెడ్స్ యోగ్యతా పత్రములు. మీరు కోరునట్లు సువేగా మంచిదే కాకుండా అందమైనది కూడా అనుటకు మీకు చక్కని నిదర్శనములు.

అవును మోపెడ్స్ అన్నియు ఒకే విధంగా వుండేట్లు ఉత్పత్తి కాలేవని మీకు తెలునుగదా. అందుచేతనే సువేగా భేదాలను గమనించి చూడండి.

సువేగా పొదుపుగల మోపెడ్. ఇది ఒకే ఒక లీటర్‌నకు 70 కిలోమీటర్లు పోతుంది. కారణం, ప్రత్యేకతగల ఎస్‌ఎస్ సీరిష్ కార్బొరేటర్.

సువేగా భద్రతగల మోపెడ్—అది స్థిరత్వమునకు చెయిన్ ప్రయాణము మరియు లోవైపున బలమైన పెట్టి రూపమున సెక్షన్ ఫ్రేముగలది.

సువేగా మన్నికగల మోపెడ్— దిట్టమైన క్రోమ్‌డ్ అల్యూమినియం మిశ్రమ సిలిండర్లు మరియు వెనుక తాకిడికి తట్టుకొను మేలైన అబ్జార్బర్లు—మా డీలక్సునందు గలవు. అందుచేత గతుకులుగల రోడ్లలో కూడా కదలకుండా సుఖంగా ప్రయాణం చేయవచ్చు. మరియు మెయింటెనెన్సు మరియు మరామత్తుల ఖర్చులు తక్కువ.

సువేగా—డీలక్స్ జంట సీట్ల మోపెడ్—రెండు విధాల పొదుపు పొందవచ్చు.

సువేగా తేలికగా బయలుదేరు మోపెడ్—వెనుక చూపు వద్దు—సువేగా కొనండి.


వివరములకు మీ సమీపమందలి సువేగా డీలరులను కలుసుకోండి.

Suvega

సువేగా సాటిలేని మోపెడ్‌కు మరొక పేరు.

మోపెడ్స్ ఇండియా లిమిటెడ్ తిరుపతి, ఆంధ్రప్రదేశ్

SAA/MIL/120 TEL



కుంటున్నాను. వెళ్ళినవారు తిరిగి రారని వీళ్ళు మరీ కట్టుదిట్టంగా వున్నారు."

"ఇంటికెళ్ళేముంది? గడ్డమ్మిన డబ్బులుంటేగదా. గింజలు కొనుక్కొని మంటపెట్టుకోడానికి. అమ్మగారింటికెళ్లి కూర్చుందాం. అంట్లు తోమి సినట్టు తోమేస్తే మిగిలిందేదైనా పెడతారు. తల సిక్కుదీ తీస్కుని అక్కడ్నుంచే సర్కస్ కెల్లిపోదాం...."

"అలాగేనమ్మా!" అనుకుంటూ ఇద్దరు రామానుజరావు గారింటికి వెళ్ళారు. పెరటి వైపు నిల్చుని చూస్తున్నారు.

"ఏం నూకాలమ్మ సాయంత్రం పని కవ్వుదే వచ్చేశారు?"

నెలకు రు. 1000/-లు
సంపాదించండి
ఎలక్ట్రిక్ గైడ్ రు. 10/-: ఫొటోగ్రఫీ రు. 6/-: రేడియోగైడ్ రు. 10/- వివాహపు జీవితం 100 బొమ్మలతో రు. 7/-: మెడికల్ సెక్సుగైడ్ 88 బొమ్మలతో రు. 10/-: డ్రాయింగ్. పెయింటింగ్సు గైడు రు. 8/-: టైలరింగ్ & కటింగ్ రు. 7/-: 350 ఎంబ్రాయిడరీ డిజైన్లు రు. 8/- సబ్బు తయారీ రు. 5/-: 300 కుటీర పరిశ్రమ గైడు రు 15.
ప్రతి ఒక్కటి పోస్టేజి 1.50.
ILFA BOOK DEPOT
Aligarh-25

"సాయంత్రం సర్కస్ కెళ్ళాలమ్మా నర్సమ్మను తీసుకుని."

"నీ ముఖం- నీకేం సర్కసే?"

"అదే నేనూ అనుకున్నానమ్మా! నరసమ్మ సరదా పడతంది. గడ్డి తవ్వేనదగ్గిరికి సర్కస్‌లోని ఏనుగులు. గుర్రాలు వచ్చినాయి. గుర్రాలికి గడ్డిచ్చినాము. గుర్రాల్ని తోలే గౌరీశు మమ్మల్ని సర్కస్‌కొచ్చియ్యమన్నాడు"

సుగుణమ్మ ఒకటే నవ్వు. "సర్కస్‌కి డబ్బిచ్చి వెళ్ళటం చూశాను. పాస్‌లమీద వెళ్ళటం చూశాను. కాని. గుర్రాలకు గడ్డిచ్చి సర్కసుకు వెళ్ళటం ఇప్పుడిక్కడే వింటున్నాను. అవును. ఏం చేస్తారు. పాపం! తింటానికి తిండి, కట్టుకోవటానికి గుడ్డల్లేనివాళ్ళు అంతకన్నా చేసేదేముంది?"

"ఏదైనా మిగిత్తే నర్సమ్మకు పెట్టమ్మా! తినేసి అంట్లు తోమి ఇలాగెల్లిపోతాం సర్కస్‌కి"

"అక్కడే కూర్చోండి భోజనాలౌతున్నాయి"

"ఈ చేతిలో మంచి నూనెయ్యండమ్మా. తలలు దువ్వుకుంటాం" సుగుణమ్మ నవ్వుతూ నూనె నూకాలమ్మ చేతిలో పోసింది. ఇద్దరూ తలలు దువ్వుకొని నూతి దగ్గర నీళ్ళతో ముఖాలు కడుక్కున్నారు.

ఇదిగో నూకాలమ్మా ఈ అంట్లు పైకి తీస్కుపో. అన్నం పులుసు పైకి తీసుకుపోయి పంచుకు తినండి" అంది సుగుణ.

నరసమ్మ ఆనందానికంతులేదు. పులుసన్నంతో కడుపు నింపుకుని కాసేపు నూతి పక్కనున్న అరటిచెట్లక్రింద నిద్రపోయారు. కాసేపటికి కాకులు చేసే గోలకి ఇద్దరూ లేచి కూచున్నారు.

"కళ్ళు తుడుచుకొని అమ్మగారితోచెప్పి ఎల్లిపోదాం రాయేలమ్మ! గౌరీశన్నయ్య మనకోసం చూస్తుంటాడు...."

ఇంతలో ఆఫీసు బంట్రోతు పరుగు నడకలమీద వచ్చాడు.

"అమ్మగారూ! అయ్యగారు అర డజను ఫస్టుక్లాసు పాసులు తెప్పించారు. తయారై వుంటే బాబుగారు స్వయంగా వచ్చి తీసుకు వెళతామన్నారు"

"అలాగే రాజయ్యా! నువ్వు వెళ్ళు! మేం తయారుగా వుంటామని చెప్పు. ఇదిగో నూకాలమ్మా! ఆ వెనుక తలుపులు మూసి మీరు వెళ్ళండి. మేం కూడా సర్కస్‌కి వెళుతున్నాం. అయ్యగారికి సర్కస్ వాళ్ళు పాస్‌లు పంపించారు."

"అంటేటమ్మా?"

"పాస్‌లంటే పెద్ద పెద్ద ఆఫీసర్లకు సర్కస్‌కి డబ్బివ్వకుండా వూరికే చూడమని పంపిన టిక్కెట్లు.

ఆ మాటల్ని అమాయకంగా విన్న నూకాలమ్మ "చిన్నమ్మగారూ! నా చేతిలో రవ్వంత పౌడరు దులపండి" అంది. చేతిలోపోసిన పౌడరును కూతురు ముఖానికి అద్దింది నూకాలమ్మ.

'మిగిలింది నువ్వు రాసుకోయే అమ్మా'

"మీ అయ్య చచ్చిపోయాడు. నేను రాసుకోకూడదే" బాధతో అంది....

సర్కస్ టెంటుమీద రంగు రంగుల బల్బులు తోరణాలుగా వెలిగిపోతున్నాయి. పై బల్బులు చూస్తూ పాటలు వింటూ గుమిగూడిన జనాన్ని చూస్తుండగా నరసమ్మను గౌరీశు పిలిచాడు.

"రా నరసమ్మా రా! నీకోసమే చూస్తున్నాను. ఆట మొదలుపెడితే లోపల మాకెంతో పని. కేంటీన్‌లో పకోడీ, టీ తీసుకోండి. మా మేనేజరుతో చెప్పి లోనికి పంపిస్తాను" అని కేంటీన్‌లో ఫలహారం చేయించి వాళ్ళను మేనేజర్ కుమారన్ వద్దకు తీసుకువెళ్ళాడు.

"సార్!" అని వినయంగా గౌరీశు వందనం చేశాడు.

"ఆఁ ఆ!! ఇంకేముంది? మీ వాళ్ళు లోనికి ఫ్రీగా పంపించమంటున్నావ్?"

"అది కాదు సార్. వీళ్ళిద్దరూ రెండు బస్తాల పచ్చగడ్డి మన గుర్రాలకిచ్చారు సార్! సర్కస్‌చూస్తామంటున్నారు."

కుమారన్ పకపక నవ్వుతున్నాడు. లోనికి పంపరేమో అని నరసమ్మ భయపడిపోతోంది.

"ఇండియా అంతా ప్రోగ్రాంలిస్తూ తిరుగుతున్నాం. మన గుర్రాలకు పచ్చగడ్డిచ్చి కడుపునింపి సర్కస్ చూడటానికి వచ్చిన వాళ్ళను వీళ్ళనే చూశాను. వీళ్ళను బాల్కనీలో కూర్చోబెట్టు త్వరగా కానీ. రాజపోషకులూ, మహారాజపోషకులూ వచ్చే టైమైంది. ఫ్రీ పాస్‌లు ఇచ్చిందికాక వంగి వంగి సలాంలు చేస్తూ లోనికి తీసుకువెళ్ళి కూర్చోబెట్టాలి.

"రండి సార్! రండి! వీరు ఇన్‌కమ్ టాక్సు ఆఫీసరు రామానుజరావుగారు కుటుంబంతోసహా వచ్చారు. లోనికివెళ్ళి కూర్చోండి సార్! బాయ్! అయ్యగారిని లోనికి తీసుకువెళ్ళు. వీరు పోలీసు అధికార్లు. వీరు మ్యునిసిపాలిటీవారు. ఈయన మనకు వుత్తరాలు తెచ్చే పోస్టుమన్. వారు వారి స్నేహితులు. వీరు కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటువారు. వీరు కలెక్టరాఫీసువారు. అలా అలా రాజపోషకులూ, మహారాజపోషకులు లోనికి పోతున్నారు.

అందరి హర్షధ్వానాలమధ్య సర్కస్ మొదటి ఆట ముగిసింది. రామానుజరావు భార్య, పిల్లలతో తిరిగి వచ్చాడు. భోజనం ముగించాక కూతురితో కబుర్లు మొదలుపెట్టాడు రామానుజరావు.

"సర్కస్ చాల బాగుందికదూ బేబీ?"

"హా డాడీ! ఎంత జనం! రోజూ వాళ్ళకి చాల ఖర్చవుతుంది కదూ?"

"గుర్రాలు, ఏనుగులు, ఎలుగుబంట్లు, వాటిని సంరక్షించేవారు, కళాకారులు, అన్ని సదుపాయాలతోపాటు నెల జీతాలు. ఇవన్నీ టిక్కెట్లమీదే కదమ్మా" ప్రక్కనున్న తల్లి అంది.

"మన నరసమ్మ, నూకాలమ్మ పాపం డబ్బులేక రెండు బస్తాల పచ్చగడ్డి గుర్రాలకిచ్చి, గుర్రాలు తోలే అబ్బాయి సహాయంతో సర్కస్ చూస్తామన్నారు. వాళ్ళు కూడా మొదటి ఆటకే వచ్చి చూసి వుంటారు"

"గుర్రానికి గడ్డి" మనసు కెలికినట్లయింది రామానుజరావుకి. నూకాలమ్మ, నరసమ్మ అతి పవిత్రులుగా తన కండ్లముందు కనుపిస్తున్నారు.

"నిద్రపో బేబీ! సర్కస్ విషయాలు రేపు మాట్లాడుకుందాం" అని ప్రక్కకు తిరిగి బలవంతంగా కళ్ళు మూసుకున్నాడు. కన్ను మూశాడేగాని కలత నిదుర....

"బాబూ! రామానుజం! నేనురా! మీ నాన్నను. చిన్నప్పటినించీ కష్టపడి పెంచి చదివించాను. ఎన్నో నీతులు చెప్పాను. డబ్బు దొరికే డిపార్టుమెంటులో కాలుపెట్టి లక్షలార్జిస్తున్నావు! నోరులేని జంతువులు చేసే రకరకాల పనులు ఆనందంగా అయిస్‌క్రీమ్ తింటూ చూశావుకదూ! ఆ చిన్నపిల్ల రబ్బరు బొమ్మలా రక రకాలుగ చుట్టుకు పోతుంటే చాలా వుత్సాహంగా చూశావుకదూ! మేకుల పాన్పు మీద పస్తాదు పడుకుని పైన బస్తాలు వేసి సుత్తితో రాతినికొట్టిన దృశ్యం చూసి "అబ్బ! వండర్‌ఫుల్ సుగుణ!" అన్నావ్‌కదూ! వాడు లేచి కండల్ని వివిధ భంగిమల్లో చూపిస్తుంటే వాడి శరీరం నుండి ఎంత చెమట కారిందో చూశావా? పూరకుక్కల్ని చవకగా కొని పులులకూ, సింహాలకు బ్రతికున్న వాటినే ఆహారంగా విసిరేస్తున్నారు. నలుగురూ ఇచ్చే డబ్బుల మీద అవి పోషించబడాలి కాని ఫ్రీ ప్యాసులమీద కాదురా! నీ ఇంట్లో అంట్లు తోముకొని బ్రతుకుతున్న నూకాలమ్మ, నరసమ్మలు గుర్రాలకు పచ్చగడ్డిచ్చి సర్కస్ చూశారురా బాబూ!"

రామానుజం నిద్రలోనే కలవరిస్తున్నాడు. అలానే తెల్లవారింది. ఐదు గంటలకు అలారం కొట్టగా ఉలిక్కిపడి లేచిన బేబీ "డాడీ! ఎంత భయంకరమైన కలను కున్నారు! మీరు గుర్రంగా మారిపోయారు! అమ్మ ఎలుగుబంటిగ మారిపోయింది! నేను కోతిలా కుప్పిగెంతులు వేస్తున్నాను. సర్కస్‌లో మన గంతులు చూసి ప్రేక్షకులెంతో వుత్సాహంగా చప్పట్లు కొడుతున్నారు!" అంది.

"అవును బేబీ! కన్ను మూశానోలేదో తాతయ్య కలలో కనుపించి నోరులేని జంతువులు చేసిన పనులు ఉచితంగా చూశావా బాబూ? గుర్రానికి గడ్డి ఖర్చయినా యివ్వాలన్న ఇంగితజ్ఞానం అయినా లేకపోయిందాబాబూ?" అని ఎంతగానో నొచ్చుకున్నారమ్మా!"

"టిక్కెట్ డబ్బులుకాక మరికొంత మేనేజరుకిచ్చి వస్తానమ్మా! అప్పుడుగాని నా మనసుకి శాంతి లభించదు" అని రామానుజం బయలుదేరాడు.

"డాడీ! ఆ చిన్న తెల్ల గుర్రపిల్ల ఎంత ముద్దుగా వుంది! విచిత్రమయిన పనులు చేసి చూపిస్తుందిట! కానీ ఒంట్లో బాగులేదేమో! రాత్రి ఎక్కడికక్కడే కూర్చుండిపోవడం. దానిని కొరడాతో కొట్టి లేపటం. పాపం! దానికి ఈ నల్లంచుల తెల్ల సిల్కుగుడ్డ నా బహుమతిగా తీసుకువెళ్ళండి!"

"అలాగే తల్లీ! దానిమీద ఈ గుడ్డ ధగధగమని మెరిసిపోతుంది. తప్పక నా బహుమతిగా దానికిస్తానమ్మా" అని బయలుదేరి వెళ్ళాడు....


"ఇంత తెల్లవారే వచ్చారేం సార్!" మేనేజర్ కుమారన్ పలుకరించాడు కుర్చీలు చూపిస్తూ.

"గుర్రానికి గడ్డి ఖర్చివ్వడానికి వచ్చాను మిషర్ కుమారన్, గుర్రానికి కనీసం గడ్డి ఖర్చయినా ఇవ్వకుండా సర్కస్ వుచితంగా చూడటం అవివేకమని అనాగరికుల లక్షణమనీ మా నాన్న కలలో కనుపించి చెప్పారు! మా ఇంట పని చేసుకు బ్రతుకుతున్న నూకాలమ్మ, నరసమ్మలు గుర్రాలకు గడ్డిచ్చి సర్కస్ చూస్తారట!"

"ఫరవాలేదు సార్! తమ దగ్గర డబ్బుంచండి!"

"ఎంతమాత్రం వీల్లేదు కుమారన్! నా మనసులో కల్లోలం చెలరేగింది. ఆ బాధకు తట్టుకోలేక వెంటనే వచ్చాను" అని బలవంతంగా కుమారన్ చేతిలో డబ్బు పెట్టి "మా బేబీ మీ తెలగుర్రపు పిల్లకు ఈ నల్లంచుల తెల్ల సిల్కు గుడ్డ బహుమతిగా పంపింది. అదెక్కడుందో చూపించండి! నా చేతులతో దానిని అలంకరిస్తాను."

కుమారన్ దీనంగా ముఖం వాల్చి రామానుజరావును గుర్రాల చావిడికి తీసుకువెళ్ళాడు. నేలపై నిర్జీవంగా పడుకున్న దానిపై ముసురుతున్న ఈగల్ని తోలుతున్న గౌరీశు సహాయంతో రామానుజరావు నల్లంచుల తెల్లగుడ్డ దానిపైకప్పి బాధతో, బరువైన అడుగులతో ఇంటి ముఖం పట్టాడు.




## ఉగాది ఉచిత కానుక

నూతన ప్రయోగం. వినోద, విప్లవ, ప్రయోజనాత్మక విలువలు గల కోలాహలం నవలా సాహిత్యం చదవండి.

**నాగినీ పబ్లికేషన్స్,**
మిర్యాలగూడ-503207.
జిల్లా నల్లగొండ (A.P.)